వరదానం నిండి ఉంది. యజ్ఞభూమికి వచ్చి కూరగాయలు తరిగినా, బియ్యం శుభ్రం చేసినా దీనిలో కూడా యజ్ఞ సేవ యొక్క వరదానం నిండి ఉంటుంది. యాత్రలకు వెళ్ళినప్పుడు అక్కడ దేవాలయం శుభ్రం కూడా చాలా పుణ్యంగా భావిస్తారు. ఈ మహాతీర్థం లేదా వరదాన భూమి యొక్క ప్రతి కర్మలో ప్రతి అడుగులో వరదానమే వరదానం నిండి ఉంది. మరి ఎంతగా జోలె నిండింది? పూర్తిగా జోలె నింపుకొని వెళ్తారా లేక శక్తిననుసరించి నింపుకుంటారా? ఎవరు, ఎక్కడి నుండి వచ్చినా కలయిక జరుపుకోవడానికి వచ్చారు. మధువనంలో ఒక సంకల్పం లేక ఒక సెకను కూడా వ్యర్థంగా పోకూడదు. సమర్థంగా అయ్యే ఈ అభ్యాసం మీ స్థానంలో కూడా సహయోగం ఇస్తుంది.చదువు మరియు పరివారం. చదువు యొక్క లాభం కూడా తీసుకోవాలి మరియు పరివారం యొక్క విశేష అనుభవం కూడా చేసుకోవాలి.

బాప్‌దాదా అన్ని జోన్‌ల వారికి సదా వరదాని, మహాదాని అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రపంచం వారికి పండుగ అయిపోయింది. కానీ మీకు ఉత్సాహంతో నిండిన ఉత్సవం సదా ఉంటుంది.సదా మీకు పండుగే అందువలనే ప్రతి రోజు శుభాకాంక్షలే – శుభాకాంక్షలు! మహారాష్ట్ర వారు సదా మహాన్‌గా అయ్యి మహాన్‌గా చేసే వరదానాలతో జోలెను నింపుకునేవారు. కర్ణాటక వారు సదా తమ హర్షితముఖం ద్వారా స్వయం సదా హర్షితంగా ఉంటూ మరియు ఇతరులని సదా హర్షితంగా చేస్తూ జోలె నింపుకుంటూ ఉండాలి. ఉత్తరప్రదేశ్ వారు ఏమి చేస్తారు? సదా శీతల నదుల సమానంగా శీతలత యొక్క వరదానం ఇచ్చి శీతలదేవిగా అయ్యి శీతలదేవీలను తయారుచేయండి. శీతలత ద్వారా సదా సర్వాత్మలను అన్ని రకాల దు:ఖాలను దూరం చేయండి. ఈ విధంగా వరదానాలతో జోలెను నింపుకోండి.

సదా శ్రేష్ఠభాగ్యం యొక్క స్పష్ట రేఖధారులకు, సదా బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా, సంపూర్ణ స్థితులై ఉండేవారికి, సదా ఈశ్వరీయ మెరుపు మరియు భాగ్యం యొక్క నిశ్చయంలో ఉండేవారికి, ప్రతీ కర్మ ద్వారా భాగ్యవంతులుగా అయ్యి భాగ్యం యొక్క వారసత్వం ఇప్పించే మాస్టర్ భగవంతులకు, శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల యొక్క సంగమయుగీ అతీతమైన, ప్రియమైన శ్రేష్ఠ ప్రపంచం.....20-11-85

సదా అతీతమైన మరియు ప్రియమైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బ్రాహ్మణుల రచయిత బాబా తన యొక్క చిన్న అలౌకిక సుందరమైన ప్రపంచాన్ని చూస్తున్నారు. ఈ బ్రాహ్మణుల ప్రపంచం సత్యయుగీ ప్రపంచం కంటే చాలా అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ అలౌకిక ప్రపంచం యొక్క బ్రాహ్మణాత్మలు ఎంత శ్రేష్ఠమైవారు మరియు విశేషమైనవారు? దేవతారూపం కంటే కూడా ఈ బ్రాహ్మణ స్వరూపం విశేషమైనది. ఈ ప్రపంచం యొక్క మహిమ–అతీత స్థితి. ఈ ప్రపంచం యొక్క ప్రతి ఆత్మ విశేషమైనది. ప్రతి ఆత్మ స్వరాజ్యాధికారి రాజులు. ప్రతి ఆత్మ స్మృతి తిలకధారులు, అవినాశి తిలకధారులు, స్వరాజ్య


Created by Universal Document Converter

తిలకధారులు, పరమాత్మ హృదయ సింహాసనాధికారులు. కనుక అందరు ఈ సుందర ప్రపంచం యొక్క కిరీటధారులు,సింహాసనాధికారులు మరియు తిలధారులు. ఈవిధమైన ప్రపంచం కల్పమంతటిలో చూసారా? విన్నారా? ఈ ప్రపంచంలో ప్రతి బ్రాహ్మణాత్మ ఒకే బాబా, ఒకే పరివారం, ఒకే భాష, ఒకే జ్ఞానం, జీవితం యొక్క శ్రేష్ఠ లక్ష్యం ఒక్కటే, ఒకే వృత్తి, ఒకేదృష్టి, ఒకే ధర్మం మరియు ఒకే ఈశ్వరీయ కర్మ. ఈ ప్రపంచం ఎంత చిన్నదో అంత ప్రియమైనది. బ్రాహ్మణాత్మలందరు మా యొక్క చిన్న ప్రపంచం చాలా అతీతమైనది మరియు ప్రియమైనది అని పాట పాడుతున్నారు కదా! ఈ పాట పాడుతున్నారా? ఈ సంగమయుగీ ప్రపంచం చూసి సంతోషిస్తున్నారా? ఎంత అతీతమైన ప్రపంచం. ఈ ప్రపంచం యొక్క దినచర్యయే అతీతమైనది. మీ రాజ్యం, మీ నియమాలు, మీ విధి, విధానం అన్నీ అతీతమైనవి కానీ విధానం కూడా అతీతమైనది మరియు ప్రీతి కూడా ప్రియమైనది. మీరు ఇటువంటి ప్రపంచంలో ఉండే బ్రాహ్మణాత్మలు కదా! ఈ ప్రపంచంలో ఉంటున్నారు కదా? ఎప్పుడు ఈ ప్రపంచాన్ని వదిలి పాత ప్రపంచంలోకి వెళ్ళిపోవటంలేదు కదా? అందువలనే పాత ప్రపంచం వారికి ఈ బ్రాహ్మణులు ఏమిటి? అనేది అర్ధం కావటంలేదు.బ్రహ్మాకుమారీ నడవడికయే వేరు అని అంటారు కదా! వారి జ్ఞానం వారిదే. ప్రపంచమే అతీతమైనది అయినప్పుడు అన్నీ క్రొత్తగా, అతీతంగా ఉంటాయి కదా! క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్త సంకల్పం, క్రొత్త భాష, క్రొత్త కర్మ ఇలా అతీతంగా అయ్యానా? అని స్వయాన్ని చూసుకోండి. ఏవిధమైన పాతస్థితి ఉండిపోలేదు కదా! కొద్దిగా అయినా పాత సంస్కారం ఉంటే అది పాత ప్రపంచం వైపు ఆకర్షితం చేస్తుంది మరియు ఉన్నతమైన ప్రపంచం నుండి నీచ ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. ఉన్నతం అంటే శ్రేష్టంగా ఉన్న కారణంగా స్వర్గాన్ని ఉన్నతంగా చూపిస్తారు మరియు నరకాన్ని క్రింద చూపిస్తారు. సంగమయుగీ స్వర్గం సత్యయుగీ స్వర్గం కంటే కూడా ఉన్నతమైనది. ఎందుకంటే ఇప్పుడు రెండు ప్రపంచాల యొక్క జ్ఞాన స్వరూపంగా అయ్యారు. ఇక్కడ ఇప్పుడు చూస్తూ, తెలుసుకుంటూ అతీతంగా, ప్రియంగా ఉంటున్నారు. అందువలనే మధువానాన్ని స్వర్గంగా అనుభవం చేసుకుంటున్నారు. అంటారు కదా స్వర్గాన్ని చూడాలంటే ఇప్పుడే చూడండి అని. అక్కడ స్వర్గం యొక్క వర్ణన చేయలేరు కానీ ఇప్పుడు నోటి ద్వారా నిశ్చయంతో మేము స్వర్గం చూసాము అని చెప్తున్నారు. ప్రతిజ్ఞ చేస్తున్నారు. స్వర్గం చూడాలంటే ఇక్కడికి వచ్చి చూడండి అని ప్రతిజ్ఞ కూడా చేస్తున్నారు.ఇలా వర్ణన చేస్తున్నారు కదా! మొదట్లో స్వర్గం యొక్క ఫరిస్తాలు చాలా సుందరంగా ఉంటాయి అని విన్నారు మరియు ఆలోచించారు కానీ ఎవరు చూడలేదు. స్వర్గంలో అవి ఉంటాయి, ఇవి ఉంటాయి అని చాలా విన్నారు కానీ ఇప్పుడు స్వయం స్వర్గం యొక్క ప్రపంచంలోకి చేరుకున్నారు. స్వయమే స్వర్గ ఫరిస్తాలుగా అయిపోయారు. నల్లగా ఉండేవారు సుందరంగా అయిపోయారు కదా! రెక్కలు లభించాయి కదా! జ్ఞానం మరియు యోగమనే అతీతమైన రెక్కలు లభించాయి వీటి ద్వారా మూడు లోకాలు చక్రం తిరుగుతున్నారు. వైజ్ఞానికుల దగ్గర కూడా ఇటువంటి వేగవంతమైన సాధనాలు లేవు. అందరికి రెక్కలు లభించాయా? ఎవరు మిగలలేదు కదా! అప్రాప్తి వస్తువు అనేది ఏదీ లేదు అనే మహిమ బ్రాహ్మణ ప్రపంచానికే ఉంది అందువలనే ఒక బాబా లభిస్తే అన్నీ లభించినట్లే అనే మహిమ ఉంది. ఒక ప్రపంచానికే కాదు, మూడు లోకాలకి యజమాని అవుతున్నారు. ఈ ప్రపంచం యొక్క మహిమ - సదా అన్ని రకాలైన ఊయలలో ఊగుతూ ఉండటం. ఊయలలో ఊగటం


Created by Universal Document Converter

అనేది భాగ్యానికి గుర్తు. ఈ ప్రపంచం యొక్క విశేషత ఏమిటి? అప్పుడప్పుడు అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగుతున్నారు, అప్పుడప్పుడు జ్ఞానం యొక్క ఊయలలో, అప్పుడప్పుడు ఆనందం యొక్క ఊయలలో, అప్పుడప్పుడు పరమాత్మ ప్రేమ యొక్క ఊయలలో, పరమాత్మ ఒడి అనే ఊయలలో ఊగుతున్నారు. పరమాత్మ ఒడి అంటే - స్మృతి యొక్క లవలీన స్థితిలో ఊగటం, ఎలా అయితే ఒడిలో ఇమిడిపోతున్నారో అదేవిధంగా పరమాత్మ స్మృతిలో ఇమిడి పోతున్నారు మరియు లవలీనం అయిపోతున్నారు. ఈ అలౌకిక ఒడి సెకనులో అనేక జన్మల యొక్క దు:ఖాన్ని మరియు జబ్బుని మరిపింప చేస్తుంది. ఇలా అన్ని ఊయలలలో ఊగుతున్నారా!

ఎప్పుడైనా ఈవిధమైన ప్రపంచానికి అధికారి అవుతాము అని కలలో అయినా ఆలోచించు కున్నారా? బాప్‌దాదా ఈరోజు తన ప్రియమైన ప్రపంచాన్ని చూస్తున్నారు. ఈ ప్రపంచం ఇష్టమేనా? ప్రియంగా అనిపిస్తుందా? అప్పుడప్పుడు ఒక పాదం ఈ ప్రపంచంలో ఒక పాదం ఆ ప్రపంచంలో పెట్టడం లేదు కదా? 63 జన్మలు ఆ ప్రపంచాన్ని చూసారు, అనుభవం చేసుకున్నారు. దాని ద్వారా మీకు ఏమి లభించింది? ఏమైనా లభించిందా లేక పోగొట్టుకున్నారా? తనువుని కూడా పోగొట్టుకున్నారు, మనస్సు యొక్క సుఖ,శాంతులను పోగొట్టుకున్నారు మరియు ధనం కూడా పోగొట్టుకున్నారు. సంబంధాలను కూడా పోగొట్టుకున్నారు. బాబా ఇచ్చిన సుందరమైన తనువుని ఏమి చేసుకున్నారు? ధనాన్ని కూడా వ్రోగుచేసుకుంటున్నారు అది కూడా నల్లధనం, స్వచ్ఛమైనధనం ఏమైంది? ఒకవేళ ఇప్పుడు ధనం ఉన్నా అది దేనికి పనికిరానిదిగా ఉంది. పేరుకి కోటీశ్వరులు కానీ అవి కనిపిస్తున్నాయా? అన్నీ పోగొట్టుకున్నా కానీ బుద్ధి దానివైపే వెళ్తుంది అంటే మిమ్మల్ని ఏమంటారు? తెలివైనవారు అని అంటారా? అందువలన మీ ఈ శ్రేష్ఠ ప్రపంచాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఈ ప్రపంచం యొక్క మరియు ఈ జీవితం యొక్క విశేషతలను సదా స్మృతిలో ఉంచుకొని సమర్థంగా అవ్వండి. స్మృతి స్వరూపంగా అయితే స్వతహాగానే నష్టోమోహాలుగా అయిపోతారు. పాత ప్రపంచం యొక్క ఏ వస్తువును బుద్ధితో స్వీకరించకండి. స్వీకరించారు అంటే మోసపోయినట్లే. మోసపోవటం అంటే దు:ఖం పొందటం. కనుక ఎక్కడ ఉండాలి? శ్రేష్ఠ ప్రపంచంలోనా లేక పాత ప్రపంచంలోనా? ఈ ప్రపంచం ఏమిటి? ఆ ప్రపంచం ఏమిటి? అనే తేడాను సదా ప్రత్యక్షంగా ఉంచుకోండి.

ఈవిధంగా చిన్న మరియు ప్రియమైన ప్రపంచంలో ఉండే విశేష బ్రాహ్మణాత్మలకు, సదా హృదయసింహాసనాధికారి ఆత్మలకు, సదా ఊయలలలో ఊగే ఆత్మలకు, సదా అతీతమైన మరియు పరమాత్మకు ప్రియమైన ఆత్మలకు పరమాత్మ స్మృతి, పరమాత్మ ప్రేమ మరియు నమస్తే.

Created by Universal Document Converter